క్లుప్తంగా

ప్రతిభ చూపిన విద్యార్థినులకు అభినందన


బండి ప్రణీత

నల్లగొండ రూరల్: ఇటీవల నిర్వహించిన పీజీ కామన్ ఎంట్రెన్స్‌లో నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన బండి ప్రణీత కంప్యూటర్ సైన్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు, ఫిజిక్స్ విభాగంలో ఉప్పలపల్లి రజిని 8వ ర్యాంకు సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన ఈ విద్యార్థినులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


చెక్కులు అందజేస్తున్న గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ: సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆసరాగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు. సీఎంఆర్ చెక్కులను శుక్రవారం నల్లగొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మందడి శ్రీనివాస్‌రెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, పోలే విజయకుమార్, గంగుల సైదులు, రాపర్తి సతీష్, జకిర తాజావుద్దీన్, చామకూరి అశోక్ , కోట్ర జగన్, చామకూరి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ క్యాన్‌ల అందజేత


వాటర్ క్యాన్‌లను అందజేస్తున్న రవీందర్

చిట్యాల: మున్సిపాలిటీ మొదటి వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్ శుక్రవారం పదోవార్డులో ఉచితంగా ఇరవై లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి క్యాన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఇంటికీ మంచినీటి క్యాన్‌లను అందజేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆగు అశోక్, జిట్ట నాగరాజు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న ముస్లింలు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని షాదీఖానా, ఖబ్రస్థాన్ పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరుతూ శుక్రవారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశంకు ముస్లింలు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్కే సమద్, రహీం అలీ, కరీంఖాన్, జాన్ ఖాన్, యూసఫ్, ఫయాజ్, సలీం ఉన్నారు.

బస్సు సర్వీసును పునరుద్ధరించాలి


వినతిపత్రం అందజేస్తున్న యువకులు

చిట్యాల: మండలంలోని సుంకెనపల్లి గ్రామం మీదుగా గుజ్జ గ్రామం నుంచి కక్కిరేణి గ్రామాలకు గతంలో నడిపిన ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన యువకుల ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ పత్రాలు, వినతిపత్రాన్ని శుక్రవారం నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ చారికి అందజేశారు. కార్యక్రమంలో బాతరాజు రవీంధర్, గుడ్డేటి శ్రీశైలం, బీమిడి మహేందర్‌రెడ్డి, గడ్డమీది శంకరయ్య, పోల్లేపల్లి శేఖర్, భాషమల్ల విష్ణు, ముస్కు నర్సింహ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వ్రతాలు


వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని మార్కెట్ రోడ్డులోని శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాసం ప్రారంభ శుక్రవారం సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణం కమిటీ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ పైళ్ల శశిధర్‌రెడ్డిసుభాషిణి, పందాల వసంతసైదులుగౌడ్, గంజి కల్పన పాల్గొన్నారు.

● భక్తిశ్రద్ధలతో నాగులపంచమి, కుంకుమపూజలు


నల్లగొండ : వీటీ కాలనీలోని శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


పానగల్ సమీపంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


నల్లగొండ : బీట్ మార్కెట్‌లోని రామాలయం ఆవరణలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు


రవీంద్రనగర్‌లోని ఆలయంలో పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి

'క్విట్ ఇండియా' స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం


నల్లగొండలోని ఎఫ్‌సీఐ గోదాం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

నల్లగొండ టౌన్: క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సలీం, తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. శుక్రవారం నల్లగొండలోని ఎఫ్‌సీఐ గోదాం ఎదుట నిరసన ప్రదర్శన చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా రైతు వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు తాకట్టు పెడుతుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి పట్టణ ప్రాంతాలకు విస్తరింపచేయాలని కోరారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సలివోలు సైదాచారి, అద్దంకి నరసింహ, పల్లె నగేష్, మాంౘ్ర శ్రీనివాస్, చంద్రమ్మ, సత్తయ్య, రాములు, రమేష్ వెంకన్న, నగేష్ పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్


నల్లగొండలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న నాయకులు

నల్లగొండ టౌన్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం బడ్జెట్‌ను సవరించి ప్రజల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 14న సీఐటీయూ ఆధ్వర్యంలో జరగనున్న జన జాగరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బండ శ్రీశైలం, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, దండంపల్లి సరోజ, మల్ల మహేష్, నరేష్ ,శంకర్, అద్దంకి నరసింహ, సత్యనారాయణ, సైదాచారి, మన్యం భిక్షం, కట్ట అంజయ్య, యాదవ రెడ్డి, పాక లింగయ్య, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రికి నివాళి

నార్కట్‌పల్లి : పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సీపీఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు. అనారోగ్యంతో మృతిచెందిన మాజీ సీఎం చిత్ర పటానికి సీపీఎం మండల నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో కొప్పు శ్రావణ్, దండు రవి, ఐలయ్య, మహేష్, నరేష్, వేణు ఉన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

కనగల్: మండల పరిధిలోని దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థాన హుండీని శుక్రవారం లెక్కించారు. 60రోజులకు రూ.9,41,846 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ జల్లేపల్లి జయరామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పరిశీలకురాలు సుమతి, చైర్మన్ అల్లుబెల్లి నర్సింహారెడ్డి, ఉత్సవ కమిటీ మాజీ సభ్యులు సీహెచ్ నగేష్‌గౌడ్, కృష్ణయ్య, యాదగిరి, శ్రీశైలం, పాపయ్య, సైదులు ఆలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రయ్య, నాగేశ్వర్ రావు, జూనియర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా హాజరుకావాలి

మర్రిగూడ : విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని దామెరబీమనపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఉడావత్ లచ్చిరాం అన్నారు. శుక్రవారం పలువురు విద్యార్థులు హాజరు కాకపోవడంతో వారి ఇళ్లకు వెళ్లి స్కూలుకుతీసుకెళ్లారు.

జాతీయ జెండా ఎగురవేయాలి

మునుగోడు: బీజేపీ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 11 నుంచి 15 వరకు నిర్వహించే హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా ఇళ్లపై జాతీయ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ మండల ఇన్‌చార్జి సామ నర్సింహ కోరారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గజ్జల బాలరాజు గౌడ్, శ్రీహరి, సతీష్ పాల్గొన్నారు.

ఆదివాసీల అభివృద్ధికి కృషిచేయాలి


వేడుకలో పాల్గొన్న ఎంజీయూ ఓఎస్డీ, అధ్యాపకులు

నల్లగొండ రూరల్: ఆదివాసీల అభివృద్ధికి కృషి చేయాలని ఎంజీయూ ఓఎస్డీ అంజిరెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయ జువాలజీ అధ్యాపకులు ఆప్కా నాగేశ్వరరావు అన్నారు. నల్లగొండ సమీపంలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆదివాసుల చైతన్యానికి ప్రతీకగా పతాకావిష్కరణ చేసి మాట్లాడారు. తొలి శాస్త్రవేత్తలు ఆదివాసులని పేర్కొన్నారు. పర్యావరణహిత జీవనానికి, నాగరికతకు నడకలు నేర్పిన దార్శనీకులని కొనియాడారు. నేడు దేశవ్యాప్తంగా ఆదివాసులు విద్యా వైద్యం వంటి కనీస అవసరాలకు దూరంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించాయి. మద్దిలేటి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తిరుమల, కొప్పుల అంజిరెడ్డి, కె.మాధురి, నవీన్, రమేష్ పాల్గొన్నారు.

మహిళల హక్కులను కాలరాస్తున్న కేంద్రం


నల్లగొండలో నిరసన తెలుపుతున్న మహిళలు

నల్లగొండ టౌన్: కేంద్ర ప్రభుత్వం మహిళల హక్కులను కాలరాస్తోందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభావతి మండిపడ్డారు. మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్రం ప్రజా, రైతు వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. మహిళలకు పారిశ్రామిక కేంద్రాలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, శివమ్మ, ప్రసన్న, లక్ష్మి, రాములమ్మ, వెంకటమ్మ, సులోచన పాల్గొన్నారు.

ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం


నల్లగొండ : పార్టీ జెండాకు వందనం సమర్పిస్తున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, తదితరులు

నల్లగొండ: కాంగ్రెస్ పార్టీలో నాయకుడిగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ పునాది లాంటిదని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన జెండా ఎగురవేసి మాట్లాడారు. ప్రస్తుతం పార్టీలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలంతా మొదట్లో యువజన కాంగ్రెస్‌లో పనిచేసిన వారేనని పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసిన వారందరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, జూలకంటి సైదిరెడ్డి, గోలి రవి, మామిడి కార్తీక్, పాదం అనిల్, కంచర్ల ఆనంద్ రెడ్డి, బోరిగ రంజిత్, అజారుద్దీన్, నరేష్ పటేల్, పాల్గొన్నారు.

మునుగోడులో..


మునుగోడులో జెండా ఎగురవేస్తున్న ప్రమోద్

మునుగోడు: యువజన కాంగ్రెస్ అవిర్భావ దినోత్సవాని శుక్రవారం మునుగోడులో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయం ఎదుట యువజన కాంగ్రెస్ జెండాను జిల్లా నాయకుడు మేకల ప్రమోద్‌రెడ్డి ఎగురవేశాడు. అనంతరం పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, అబ్బరబోయిన రాము, బెల్లి పూర్ణ, బోయపర్తి ప్రసాద్, మాదగోని రుషిగౌడ్, నక్క వెంకన్న, మునుగోటి సాయి, దుబ్బ ప్రభాకర్, పందుల లక్ష్మణ్, బొల్లం మహేష్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి


చిట్యాల : మాట్లాడుతున్న ఎంపీడీఓ జయలక్ష్మి

చిట్యాల: ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాల ద్వారా గ్రామాల అభివృద్ధిలో గ్రామస్తులంతా భాగస్వాములు కావాలని చిట్యాల ఎంపీడీఓ ఎస్‌పీ.జయలక్ష్మి కోరారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సుంకరగోని నర్సింహ, ఈదుల శేఖర్‌కు ఆమె సన్మానించి అభినందించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ మాధవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్ధి వీర సోమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, నాయకుల కోనేటి యాదగిరి, పల్లపు బుద్ధుడు పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రతకు తోడ్పడాలి

శాలిగౌరారం: గ్రామాల పరిశుభ్రతకు ప్రతీ ఒక్కరూ తోడ్పడాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి కోరారు. మండలంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. మండలకేంద్రంలో శిథిలావస్థకు చేరిన ఇళ్లు, ప్రహరీలను జేసీబీ సహాయంతో తొలగింపజేయించారు. అదేవిధంగా వీధులవెంట ఉన్న కంపచెట్లు, పీహెచ్‌సీ పరిసరాల్లో పిచ్చిమొక్కలను తొలించినట్లు తెలిపారు. ప్రస్తుతం విషజ్వరాలు సోకుతున్న తరుణంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ పద్మ , పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ సైదులు పాల్గొన్నారు.

ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలి

మర్రిగూడ : ఎస్సీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గ్యార గోపాల్ కోరారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ బక్క శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రతి ఎస్సీ అభ్యర్థికి రూ.10లక్షలు విలువ చేసే గృహాన్ని మంజూరు చేస్తామని అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో గ్యార యాదగిరి, జిల్లా కిశోర్, గ్యార రామలింగం, పిట్టల శ్రీనివాస్, పందుల రాములుగౌడ్, శ్రీనివాస్‌రావు ఉన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి


మాట్లాడుతున్న ఎస్ఐ క్రాంతికుమార్

నార్కట్‌పల్లి : విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని నార్కట్‌పల్లి ఎస్ఐ క్రాంతికుమార్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గంజాయి, డ్రగ్స్ నిర్మూలన, మహిళల రక్షణ, సోషల్ మీడియా ప్రభావంపై యువతకు, విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గంజాయి డ్రగ్స్ అమ్మిన, తీసుకొన్న కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నర్సిరెడ్డి, ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత, జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, ఆమనగంటి వేణు, రవీందర్, చెరుకు పెద్దులు, చింతపల్లి బయ్యన్న, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, అరుణ్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వినతి

మునుగోడు: హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళికృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి తహసీల్దార్ కార్యాలయంలో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడులోని ఎస్సీ బాలుర హాస్టల్ పూర్తిగా శిథిలమైనా అందులోనే విద్యార్థులకు వసతి కల్పించడం దారుణమన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గోపగోని ఉదయ్ గౌడ్, పగిళ్ల కార్తీక్, కిరణ్, మహేష్, కల్పన, మంజుల పాల్గొన్నారు.

శాకాంబరీదేవి అలంకరణలో దుర్గమ్మ


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: పట్టణంలోని శ్రీకనకదుర్గా ఆలయంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా శ్రీకనకదుర్గమ్మను శాకాంబరీ దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అర్చకులు వాసుదేవ శర్మ, గోవింద్ మిశ్రలు ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, ఆలయ చైర్మన్ మారగోని అంజనేయులు, ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి, ఆలయ డైరెక్టర్లు పాల్గొన్నారు.

హరిద్రాగౌరీ అలంకరణలో..

మండలంలోని నేరడ గ్రామంలోని శాంభవిదేవి ఆలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా అమ్మవారిని హరిద్రాగౌరిగా అలంకరించారు. ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అభాగ్యురాలికి ఆశ్రయం కల్పించరూ..


మునుగోడులోని ఓ వీధిలో దిగాలుగా కూర్చున అభాగ్యురాలు

మునుగోడు: మతిస్థిమితం కోల్పోయిన ఓ మహిళ మునుగోడు పట్టణంలో 15 రోజులుగా వీధుల వెంట తిరుగుతూ.. దొరికింది తింటూ దీన స్థితిలో జీవనం కొనసాగిస్తుంది. ఆ మహిళను చూసిన పలువురు మీది ఏ ఊరు, కుటుంబ సభ్యులు ఎవరూ లేరా అని ప్రశ్నిస్తే.. మాది మద్రాస్ అని, కుటుంబ సభ్యులకు తీరిక లేక తనను తీసుకుపోవడానికి రావడం లేదని జవాబు ఇస్తోంది. అయితే, ఆమె స్పష్టంగా తెలుగు మాట్లాడుతుండడంతో పరిసర ప్రాంతాలకు చెందిన మహిళగా భావిస్తున్నారు. ఆమె రాత్రి వేళ ప్రజలు నిద్రపోయే సమయంలో తలుపులు కొడుతోందని పలువురు చెబుతున్నారు. అంతేకాకుండా చిన్న పిల్లలు కనిపిస్తే వారిని బెదిరిస్తుండడంతో ఆ చిన్నారులు తల్లితండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అనాథాశ్రమ నిర్వాహకులు ఆమెను ఆదరించి ఆశ్రయం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

వసతి గృహాల్లో సమస్యల తిష్ట

- అద్దె భవనాల్లో మగ్గుతున్న హాస్టల్ విద్యార్థులు
- అరకొర వసతులతో ఇబ్బందులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఎస్సీ వసతి గృహం, బీసీ వసతి గృహం

మర్రిగూడ : మండలంలోని ఎస్సీ, బీసీ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు తిష్టవేశాయి. ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అద్దె భవనాలు, చాలీచాలని గదుల్లో చదువుతూ కాలం వెల్లదీస్తున్నారు. మర్రిగూడ మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయి. వాటిలో ఎస్టీ వసతి గృహానికి సొంత భవనం ఉండగా.. ఎస్సీ, బీసీ వసతి గృహాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి.

చాలీచాలని గదులు

బీసీ వసతి గృహంలో ప్రస్తుతం 41మంది విద్యార్థులు ఉన్నారు. ఈ వసతి గృహం అద్దె భవనంలో కొనసాగుతుండడంతో ప్రభుత్వం ప్రతి నెలా రూ.8,800 చెల్లిస్తోంది. అదేవిధంగా ఎస్సీ వసతి గృహంలో ప్రస్తుతం 20మంది విద్యార్థులు ఉన్నారు. వసతి గృహానికి నెలకు రూ.10,400 అద్దె చెల్లిస్తున్నారు. ఎస్సీ వసతి గృహానికి ఒకవైపు ప్రధాన రహదారి..మరొకవైపు పెట్రోల్‌బంక్ ఉండడంతో నిత్యం వాహనాల రద్దీతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా వసతి గృహానికి రెండు వైపులా ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఎస్సీ వసతి గృహంలో విరిగిన రేకుల కారణంగా వర్షం వచ్చినప్పుడు నీరు గదుల్లోకి చేరుతోంది. చాలీచాలని గదుల్లో విద్యార్థులు తమ పెట్టెలు, వస్తువుల వద్దే నిద్రిస్తున్నారు. సంక్షేమ వసతి గృహాల వార్డెన్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో విద్యార్థులను పట్టించుకునేవారు కరువయ్యారు. బాత్‌రూమ్‌లు, మరుగుదొడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. ప్రహరీ అస్తవ్యస్తంగా ఉండి వసతి గృహాల్లోకి పాములు, తేళ్ల వంటి విషసర్పాలు వస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు.

ఆరుబయటే స్నానాలు

వసతి గృహాల్లో మరుగుదొడ్లు, స్నానపు గదులు పరిశుభ్రంగా లేకపోవడంతో విద్యార్థులు ఆరుబయటే స్నానం చేస్తున్నారు. కాలకృత్యాలకు చెట్లపొదల మాటున వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రాత్రివేళల్లో బయటకు వెళ్తే విష పురుగుల బారిన పడతామేమోనని విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. అదేవిధంగా వసతిగృహాల్లోని విద్యార్థులకు ఇప్పటివరకు దుప్పట్లు పంపిణీ చేయకపోవడంతో దోమలతో ఇబ్బందులు పడుతున్నారు.

దోమలతో ఇబ్బంది పడుతున్నాం



దుప్పట్లు ఇవ్వకపోవడంతో దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. ఎస్సీ హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలి. మౌలిక వసతులు కల్పిస్తే విద్యార్థులు మరింత రాణించగలుగుతారు.

–పగిళ్ల యశ్వంత్, మర్రిగూడ, ఎస్సీ వసతి గృహ విద్యార్థి

స్థలం కేటాయిస్తాం



బీసీ, ఎస్సీ వసతి గృహాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న విషయం మా దృష్టికి రాలేదు. ఆ గృహాలకు స్థలం కేటాయించి సొంత భవనాలు నిర్మించేందుకు చొరవ చూపుతాం.

–బక్క శ్రీనివాసులు, తహసీల్దార్